www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విద్యను ప్రోత్సహించేందుకు దాతల సహకారం అభినందనీయమని సర్పంచ్ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు అన్నారు. ఉప్పలగుప్తంకు చెందిన క్రాంతి ట్రాన్స్ పోర్ట్ అధినేత మట్టపర్తి ఉమామహేశ్వర సత్యనారాయణ గ్రామంలోని కొత్తచెరువు ఎంపిపి పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు, క్యారం బోర్డు, గ్రీన్ చాక్ బోర్డు, క్రికెట్ కిట్, ఆట వస్తువులను సమకూర్చారు. వీటిని శనివారం ఆ పాఠశాలలో స్థానిక సర్పంచ్ చిన్నవరాజు, మండల విద్యాశాఖ అధికారి నల్లి సత్యన్నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్న ఉమామహేశ్వర సత్యనారాయణకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సిఆర్ పి పినిశెట్టి నాగేశ్వరరావు, సలాది పుల్లారావు, గ్రామ పెద్దలు నామాడి వెర్రియ్య, తాళ్ల వెంకటరావు, కాశి పల్లంరాజు పాల్గొన్నారు.

కొబ్బరికి ముప్పు తప్పేనా

- ఉప్పునీటితో చనిపోతున్న వేలాది కొబ్బరిచెట్లు
- చర్యలు తీసుకుంటామని మంత్రి, ఎంఎల్ఎ హామీ
- ఎదురుచూస్తున్న రైతులు

ప్రజాశక్తి - రాజోలు

కోనసీమ వాసుల జీవనాధారంలో కీలకంగా ఉండే కొబ్బరి చెట్లు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. వాతావరణపరిస్థితులు, పర్యావరణ లో మార్పులతో పాటు చేపలు, రొయ్యల చెరువుల సేద్యం కారణంగా వేలాది హెక్టార్లలో కొబ్బరి చెట్లు కళ్లముందే నిర్జీవమైపోతున్నాయి. ఇక లేఅవుట్ల పేరిట సారవంతమైన కొబ్బరి తోటలను నిర్లక్ష్యంగా నరికేస్తున్నారు. డ్రెయిన్లను ఆనుకుని రొయ్యల చెరువులు పంట చేలు, కొబ్బరి తోటల పక్కనే ఉప్పు నీటి చెరువులు తవ్వి రొయ్యల సాగు చేయడంతో రైతులు అవస్థ పడుతున్నారు. గత కొన్నేళ్లుగా రాజోలు నియోజకవర్గ తీర ప్రాంత వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ప్రధాన సమస్య శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పై రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ఈ సమస్యను లేవనెత్తారు. సిఎం, డిప్యూటీ సిఎంకు విన్నవించారు. దీంతో సంబంధిత జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇటీవల శంకరగుప్తం డ్రెయిన్ కేశనపల్లి, పరిసర గ్రామాలలో చేసిన విధ్వంసాన్ని, మోడుబారిన కొబ్బరి తోటలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం శంకరగుప్తం డ్రెయిన్ పూడికతీతకు, గట్టు నిర్మించడానికి జలవనరుల శాఖ మంత్రి అంగీకారం తెలిపారు. రూ.9.30కోట్లతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8 కి.మీ పూడికతీయడానికి, రూ.6.10 కోట్లతో గట్టు నిర్మించడానికి జలవనరుల శాఖ మంత్రి అంగీకారం తెలిపారు. త్వరలో జిఒ వస్తుందని కేశనపల్లిలో జరిగిన రైతుల సమావేశంలో తెలియ జేశారు. ఈ హామీ నెరవేరితే రైతులకు,13 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది.

రైతులు అన్ని విధాలా నష్టపోతున్నారు

నాకు సొంతంగా ఆరు ఎకరాల కొబ్బరితోట ఉంది. 2019 నుంచి డ్రెయిన్లో ఉప్పు నీరు నిండిపోయింది. ఆరుతడులు ఇవ్వాల్సిన కొబ్బరిచెట్లకు 24 గంటలూ ఉప్పు నీరే చుట్టుముట్టింది. ఫలితంగా కొత్త వేరు రావ ట్లేదు. ఉన్న వేర్ల వ్యవస్థ ఉప్పునీటి వల్ల నాశనమైపోతోంది. మా కేశనపల్లి పంచాయతీ పరిధిలో 500 ఎకరాల వరకూ కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయి. 150 మంది వరకు రైతులకు ప్రత్యక్షంగా నష్టం కలిగింది.

– యనముల నాగు, సర్పంచ్ , కేశనపల్లి

మోడువారిన కొబ్బరి చెట్లు

ఉప్పునీటి కారణంగా..

కేశనపల్లి నుంచి అంతర్వేది వరకు ఉన్న ప్రధాన మురికి కాలువ 20 ఏళ్లగా పూడిక తీయకపోవడంతో శంకరగుప్తం, కేశనపల్లి, తూర్పుపాలెం పరిసర ప్రాంతాల్లో కొబ్బరితోటలకు .ఉప్పు నీరు వెనుకకు ప్రవహించి తోటల్లో నిల్వ ఉండిపోయి కొబ్బరిచెట్లకు లవణగాఢత అధికమై చనిపోతున్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాల నుంచి మట్టి, నీటి నమూనాలను సేకరించి వాటి విద్యుత్వాహకత, పిహెచ్, ఇతర కీలకమైన భౌతికాంశాలపై అధ్యయనం చేశారు. సమస్య పరిష్కారానికి శంకరగుప్తం మురుగు కాలువను పూర్తిగా తవ్వడంతోపాటు ఆధునికీకరించేందుకు సిద్ధమయ్యారు. ఉప్పునీటి కారణంగా కొబ్బరి చెట్లు పాడైపోతే మరి కొన్నిచోట్ల ఒఎన్జిసి కార్యకలాపాల వల్ల వెలువడుతున్న కాలుష్యంతో ఆ పరిసరాల్లోని కొబ్బరి చెట్లు తలలు వాల్చేస్తున్నాయి. ఇప్పుడు రొయ్యలు, చేపల చెరువులు ఎక్కడ సాగు జరుగుతున్నా ఆ ప్రాంతంలో కొబ్బరిచెట్లు, వరి సేద్యానికి తీవ్రంగా ముప్పు పొంచి ఉంది. రాజోలుదీవిలో అతి ప్రధానమైన శంకరగుప్తం డ్రెయిన్ నుంచి వెనక్కు సముద్రపు నీరు రావడం వల్ల సమీపంలోని అనేక గ్రామాలకు చెందిన వేలాది కొబ్బరి చెట్లు మోడుబారుతున్నాయి. మలికిపురం మండలం పరిధిలోని సుమారు పది గ్రామాలకు చెందిన కొబ్బరి చెట్లు ఉప్పునీటి కారణంగా దెబ్బతిని పాడైపోతున్నాయంటూ మలికిపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తరచూ ఆ భూముల్లో ఆందోళనలకు దిగుతున్నారు. 13 గ్రామాల గుండా సాగే శంకరగుప్తం డ్రెయిన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో వేలాది కొబ్బరి చెట్లలోకి డ్రెయిన్ గుండా సముద్రపు నీరు పోటెత్తడంతో సుమారు 50 వేల కొబ్బరి చెట్లు నాశన మయ్యాయి.

డ్రెడ్జింగ్ నిలిచిపోవడంతో సమస్య తీవ్రతరం

పోటు సమయంలో సముద్రం నీరు వైనతేయ పాయలోకి వస్తుంది. ఆ ఉప్పు నీరు అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్లోకి చేరుతుంది. ఆటు సమయంలో మళ్లీ ఆ నీరు సముద్రంలోకి వెళ్లిపో తుంది. సహజసిద్ధంగా జరగాల్సిన ఈ ప్రక్రియకు డ్రెయిన్లో పూడిక అడ్డుపడుతోంది. దీంతో ఈ పూడికను తొలగించేందుకు 2017లో ప్రభుత్వం టెండర్లు పిలిచింది. నడిమిఖండ్రావు నుంచి కేశనపల్లి వంతెన వరకు సుమారు 8.5 కి.మీ పొడవున డ్రెడ్జింగ్ చేశారు. అంత కుముందు 2013లో కాలువ ప్రారంభ స్థానం నుంచి 6.3 కిలోమీటర్ల వరకు డ్రెడ్జింగ్ చేశారు. మధ్యలో 7.9 కిలోమీటర్ల మేర పూడిక తీయకుండా వదిలేశారు. 2019 నుంచి ఈ పనులు నిలిచిపోయాయి.

13 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది

రూ.9.30 కోట్లతో శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ 8 కిలోమీటర్ల పూడిక తీయడానికి, రూ.6.10 కోట్లతో గట్టు నిర్మించడానికి జలవనరుల శాఖ అంగీకారం తెలిపింది. ఏడేళ్లగా శంకరగుప్తం డ్రెయిన్ ఇరువైపులా 13 గ్రామాల్లో కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. శంకరగుప్తం డ్రెయిన్ విధ్వం సానికి గురైన 13 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది. పూడిక తీసి గట్టు బలపరచి ఆధునికీకరించేలా త్వరలో జిఒ విడుదల వుతుంది. త్వరలో పనులు ప్రారంభించి డ్రెయినేజీని ప్రక్షాళన చేస్తాం.

–దేవ వరప్రసాద్, ఎంఎల్ఎ, రాజోలు

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో సమాఖ్య పిలుపునిచ్చింది. మండలంలోని కొమానపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఎస్ఎస్.మున ేశ్వరరావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగిం ది.ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం 15 నెలలైన హామీలు హామీలుగానే మిగిలిపోయాయన్నారు. 11వ పిఆర్సి కమిషన్ కాలం పూర్తై రెండేళ్లు గడిచిన ఇప్పటికీ 12వ పిఆర్సిని నియమించలేదని, మధ్యంతరభృతిని 30 శాతం ప్రకటించాలని, సిపిఎస్ను రద్దు చేయడం, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇప్పటికే నాలుగు డిఎలు బకాయిలు ఉన్నాయని, కరోనా సమయంలో చనిపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వలేదన్నారు. వీటి పరిష్కారం కోరుతూ అక్టోబర్ 7న విజయవాడ ధర్నాచౌక్లో అన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన రాష్ట్ర స్థాయి ధర్నాకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టి.దుర్గాప్రసాద్, పెన్నాడ శ్రీనివాసరావు, రెడ్డి నాగార్జున, వెంకటేశ్వర రాజు, ఎస్.రాంబాబు, సత్తార్, శిలారపు శ్రీనివాసరావు, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో 'ఫ్యాప్టో' సమావేశం

మండపేట: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న విద్యా, ఆర్థిక రంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 7న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండపేటలో జరిగిన మండపేట తాలూకా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర కుమార్, ఎస్టియు నాయకులు కె.వీరరాఘవులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం నాయకులు ముంగర వెంకట్రాజు, కె గోపాలకృష్ణారెడ్డి, జి.రాజు, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చేనేత రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం సరికాదని, దీనివల్ల నేతన్నలు వృత్తి ఉనుకుని కోల్పోయే పరిస్థితి ఉందని రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షులు పంపన రామకృష్ణ అన్నారు. అంగర అంగర గణపతి చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద చేనేత కార్మికులు 7వ రోజు శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు రూ.3.85 కోట్లు రాకపోవడంతో వారి పరిస్థితి దిక్కుతోచని పరిస్థితిలో పడిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఆందోళన మరింత ఉదతంగా కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నేత సంఘం నాయ కులు ఎం గణేశ్వరరావు, బి.కొండయ్య, శలా వీర్రాజు, బల్ల కోటేశ్వరరావు, శలా సుబ్రహ్మణ్యం, జి. సత్యనారాయణ, అంగర చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామం అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిఎస్సిలో ఇటీవల నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ఆకాశం సూర్యప్రకాష్, మణి కుమారి, హిమ బిందు, దుర్గా దేవి, మౌనిక లను శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యచంద్రరావు, డాక్టర్ గౌరీష్ బాబు, డాక్టర్ మోహిత్ కృష్ణ, డాక్టర్ సీత, శ్యామ్ జాదూగర్, అన్నపూర్ణ, తేజ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును సత్కరిస్తున్న ఆలయ అర్చకులు

బాల బాలాజీని దర్శించిన అటవీశాఖ ఐటి సలహాదారు

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య ఐటి సలహాదారు పెన్మమరెడ్డి నాగబాబు శనివారం అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి శేషవస్త్రం కప్పి వేదఆశీర్వచనం అందజేశారు. నాగబాబుకు ఆలయ ఉద్యోగులు స్వామి వారి చిత్రపటం, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆయన వెంట జనసేన నేతలు వీధి సత్తిబాబు, తూలా బ్రహ్మాజీ, తూలా ఉమ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ ఆలయంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు నర్సాపురం మండలం వేములదీవికి చెందిన ఆకుల సతీష్, ప్రవీణ దంపతులు శనివారం రూ10,116 విరాళముగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యానారాయణ రాజు తెలిపారు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారన్నారు.

స్వామివారి ఆదాయం రూ.3లక్షలు

బాల బాలాజీ స్వామికి వివిధ విభాగాల ద్వారా రూ. 3,39,872 ఆదాయం సమకూరిందన్నారు. 4,500 మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 2,500 మంది యాత్రికులు అన్న ప్రసాదం స్వీకరించారు .

7,709 మంది ఆటోడ్రైవర్లకు లబ్ధి



భట్నవిల్లిలో చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమచేసింది. దీనికి సంబంధించి శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

అమలాపురం రూరల్: జిల్లాలో ఆటో, టాక్సీ, మ్యాక్సి క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు 7,709 మంది లబ్ధిని పొందారని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ేనివారం భట్నవిల్లి నందు ఆటో డ్రైవర్ల సేవలో ఆటో రిక్షా మ్యాక్స్ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం నేరుగా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. కలెక్టర్ ప్రసంగిస్తూ జిల్లాలో భాగం గా స్థానిక అమలాపురం డివిజన్లోనే 1306 మందికి ఆటో ఇతర క్యాబ్ డ్రైవర్ల కు ఈ లబ్ధి చేకూరిందన్నారు. జిల్లా మొత్తంగా సుమారు 7709 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున వారి ఎకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, ఆర్డిఒ కొత్త మాధవి, జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మెట్ల రమణబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు తమ తమ అభిప్రాయాలను సభాముఖంగా వివరించారు. **ఐ.పోలవరం:** మురమళ్లలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని శనివారం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఎదుర్లంక వారధి నుంచి మురమళ్ళ ఆటో స్టాండ్ వరకు శనివారం ర్యాలీలో ప్రభుత్వ విప్ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆటోను నడిపారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఆటో యూనియన్ నాయకుల సమ క్షంలో 1386 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లుకు రూ2.7 కోట్ల సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్,నాగిడి నాగేశ్వరరావు, ఓగూరి భాగ్యశ్రీ, నక్కా రామకష్ణ, టేకుమూడి లక్ష్మణరావు, కాకర్లపూడి బుజ్జి,రాజేష్, పేరాబత్తుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: రామచంద్రపురంలో ఆటో డ్రైవర్ల సేవ పథకంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాదుర్ పాల్గొన్నారు. రామచంద్రపురం మండలం లోని వెల్ల బ్రిడ్జి వద్ద ప్రారంభమైన ఆటోల ర్యాలీలో ఎంపీ హరీష్, ఆర్డిఒ అఖిల, కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు పాల్గొన్నారు. ఎంపీ హరీష్ ఖాకీ చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం తగ్గించిన సూపర్ జిఎస్టి–సూపర్ సేవింగ్స్పై అధికారులు అవగాహన కల్పించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్ రాజు, ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ మత్యుంజయరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, నియోజకవర్గ ఇన్చార్జి కాకినాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వెల్ల బ్రిడ్జి వద్ద జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎంపీ హరీష్



మురమళ్ళలో ఆటో డ్రైవర్లకు చెక్కును అందిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

రావులపాలెం: స్థానిక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఎపి బీసీ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ రెడ్డి అనంత కుమారి, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్డిఒ పి.శ్రీకర్, ఆర్టిఒ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం నుంచి సెయింట్ పాట్రిక్ స్కూల్ వరకు జరిగిన ర్యాలీలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే 1556 మందికి రూ.2 కోట్ల 33 లక్షల 40వేలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, గుత్తుల పట్టాభిరామారావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు

టిడిపి, జనసేన నాయకుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరం ఆటో డ్రైవర్ సేవలో రూ.15 వేల సాయం చెక్కుల పంపిణీ శనివారం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. రవాణా శాఖ అధికారులు ముద్రించిన పాంప్లెట్, మెగా చెక్లపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఫోటో ముద్రించకపోవడంతో ఎంఎల్ఎ ఎదుటే జనసేన, టిడిపి నాయకులు మధ్య ఘర్షణ తలెత్తి పరిస్థితి గందరగోళంగా మారింది. జనసేన నేతలు ఏ కార్యక్రమం నిర్వహించినా సిఎం చంద్రబాబు ఫోటో వేస్తున్నామని టిడిపి నేతలు నిర్వహించే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫోటో వేయడం లేదంటూ అధికారులను, టిడిపి నాయకులపై జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినేడి వెంకటేశ్వరరావు, జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఎంఎల్ఎ గిడ్డి సత్య నారాయణ ఇరువురికి సర్ది చెప్పారు. ఇకపై ఎటువంటి పొరపాట్లు జరగకుండా అందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 1185 మందికి గాను రూ.1.75 కోట్లు ఆటోడ్రైవర్ల ఖాతాల్లో జమ చేసినట్లు ఎంఎల్ఎ తెలిపారు. సమావేశంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సాధనాల వీర వెంకట సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ కో–ఆర్డినేటర్లు నామన రాంబాబు, డివివి.సత్య నారాయణ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు, ఎఎమ్ సి చైర్మన్ లు పెనుమాల లక్ష్మీ, చిట్టూరి శ్రీనివాస్, సంసాని పెద్దిరాజు ఆదిమూలం సూరయ్య కాపు పాల్గొన్నారు. పి.గన్నవరం, అయినవిల్లి ఎస్ఐలు బి.శివ కృష్ణ, హరికోటి శాస్త్రి నాయకులతో చర్చించి సామరస్యంగా పరిష్కరించారు.

పి.గన్నవరంలో టిడిపి, జనసేన నాయకుల మధ్య వాగ్వాదం

కార్టూ'నిజం'

జోగేష్ కవిత్వంలో సామాజిక వాస్తవికత

ప్రజాశక్తి - అమలాపురం

స్వీయానుభూతితో, సహానుభూతితో బడుగు భాస్కర్ జోగేష్ రాసిన కవిత్వంలో సౌందర్య దృష్టికి ఎంత ప్రాధాన్యం ఇచ్చారో ప్రాపంచిక వాస్తవికత పట్ల అంతే ఎరుకతోనే ఉన్నారని కవి, రచయిత నామాడి శ్రీధర్ అన్నారు. కవి తన బాల్య, యౌవనకాలాల జ్ఞాపకాలతో పాటు సామాజిక ఘటనలు, రాజకీయ పరిణామాలను కవిత్వీకరించారన్నారు. అమలాపురం బార్ అసోసియేషన్ భవనంలో శనివారం జోగేష్ కవితా సంపుటి 'లిదియా పూలు సలామీ అఖాతం' ఆవిష్కరణ సభ జరిగింది. నామాడి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి, సభకు అధ్యక్షత వహించారు. అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది సిహెచ్.అజయ్ కుమార్ సభలో గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్నారు. కవి మాతృమూర్తి ఈశ్వరమ్మ తొలి ప్రతి స్వీకరించారు. ప్రధాన వక్త, కవి, సాహిత్య విమర్శకులు సుంకర గోపాల్ మాట్లాడుతూ 'లిదియా పూలు సలామీ అఖాతం' కవితా సంపుటిలో అనుభూతి భావుకత, సామాజిక పరిణామాల చిత్రీకరణ ఉందన్నారు. జీవితం పట్ల ఒక తాత్విక తార్కిక దృక్పథం ఉందన్నారు. గాఢత స్పష్టత ఉన్న అరుదైన కవి జోగేష్ అని కొనియాడారు. వయోద్వేగాల ప్రకంపనను భాషగా మార్చడంలో కవి విజయవంతం అయ్యారన్నారు.

మరో వక్త, కవి, రచయిత అవధానుల మణిబాబు మాట్లాడుతూ జోగేష్ ప్రతి కవితా ఆవరణలుగా విస్తరించి ఉంటుందన్నారు. పైకి ప్రస్ఫుటంగా కనిపించే భావం మాత్రమే కాక అంతర్లీనంగా చెప్పిన సంగతుల కోసం ఏకాగ్రతతో చదవాల్సిన కవిత్వం జోగేష్ది అన్నారు. తనదైన శైలి, శిల్పం, శబ్దాలతో ఎంచుకున్న అంశాన్ని అద్భుత కవితగా మలచే ఇంద్రజాలం కవిలో ఉందన్నారు. చదివిన తర్వాత మననం చేసుకుంటే కవితలలో సన్నివేశం పాఠకులకు దృశ్యమానం అవుతుందని వివరించారు. ప్రతి కవితలో ఆయన విస్తృత అధ్యయనం కనిపిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, దాట్ల దేవదానం రాజు, కొండూరి రామరాజు, ఎమ్మెస్ సూర్యనారాయణ, మిరప మహేష్, మోకా రత్నరాజు తదితరులు ఆత్మీయవచనాలు చెప్పారు. కవి బడుగు భాస్కర్ జోగేష్ తన కవిత్వ నేపథ్యాన్ని వివరించారు. ఈ సభలో నుంచే నాగ సత్యనారాయణ, మధునాపంతుల చలపతి, ముక్కామల చక్రధర్, చెల్లి రవి, గౌరవ్, ముత్యాల శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు డి.బి.లోక్,ఎండి.అజామ్ అడపా ప్రసాద్, నంబూరి మూర్తి,,కుడిపూడి అశోక్,వనుము చంద్రశేఖర్, నందెపు చిన్న,నందిక శ్రీనివాస్ డి.చిరంజీవి, సుధాకర్ సాహిత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పలువురు ప్రముఖులు

కమ్యూనిటీ భవనానికి ఎంపీ బోస్ శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలోగల రామనర్సుతోటలో రూ.15లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో బిసి కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తారు. ఈ సందర్భంగా బోసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలు తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, పార్టీ ఇన్ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్, ఎంపిపి అంబటి భవాని, వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్, వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షులు యల్లమిల్లి సతీష్ కుమారి, ఎపిఐడిసి మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు , గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



పాల్గొన్న ఎంపీ బోస్, సూర్యపకాష్ తదితరులు

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచ్ కడిమి చిన్నవరాజు అధ్యక్షతన పౌర హక్కుల అవగాహనా సదస్సును నిర్వహించారు. ఎస్సి, ఎస్టి మోననిటరింగ్ కమిటీ జిల్లా సభ్యురాలు పుణ్యమంతుల రజిని మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సి, ఎస్టి వర్గాలు అన్యాయాలకు గురికాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మరో ఎస్సి, ఎస్టి మోనటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు వెంట్రు పథ్వి మాట్లాడుతూ పౌరహక్కులకు భంగం వాటిల్లితే సంబంధిత అధికారులకు తెలియజే యాల న్నారు. తహశీల్దార్ వివిఎస్.దివాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చట్టాలపై అవ గాహన కల్పించేందుకు ప్రతినెల పౌర హక్కులపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం వద్ద 216ఎ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఊబలంక పరిధిలోని తోకలంక గ్రామానికి చెందిన గుత్తుల విజయరాజు(30) జొన్నాడలోని నర్సరీలో పనులు నిర్వహించుకునే అతని తండ్రి శ్రీనివాస్‌కు శుక్రవారం రాత్రి భోజనం తీసుకెళ్లాడు. అనంతరం అతని ద్విచక్రవాహనంపై ఇంటికి పయనమయ్యాడు. ఈ తరుణంలో గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో విజయరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

ఐ.పంగిడి గ్రామానికి చెందిన రాజుల పార్టీ నాగబాబు(32) భవనం పైనుంచి జారిపడి శనివారం మృతి చెందాడని కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. నాగబాబు తన ఇంటిపై అంతస్తుపై నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి కాలకృత్యాలు నిమిత్తం లేచి ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి పడ్డాడు. భవనానికి పిట్టగోడ లేకపోవడంతో నాగబాబు జారిపడినట్లు ఎస్ఐ తెలిపారు. తీవ్ర గాయాలనైన ఆయన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం వారు నాగబాబుతో వేరుగా ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కారును ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం గ్రామ శివారు విశాఖ డెయిరీ సమీపంలో ఆర్‌టిసి బస్సు మితిమీరిన వేగంతో వచ్చి ఒక కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న తుప్పల్లోకి దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఘటనా ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో ఒక వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మండలంలోని దుర్గాడ గ్రామం అంబేద్కర్ వీధికి చెందిన ముద్రే రామకృష్ణ గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. గత నెల 24వ తేదీన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ రామకృష్ణ ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన భార్య ముద్రే ఎల్లవతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పలువురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో శ్రీ దుర్గా అమ్మవారి రథయాత్ర సందర్భంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా పలువురిని బైండోవర్ చేసినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. గతంలో రథయాత్రలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించి కేసుల్లో ఉన్నవారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అవగాహన కల్పించారు. ఆదివారం జరిగే ఊరేగింపులో పాల్గొనకుండా ఉండాలని ముందస్తు నోటీసును జారీ చేశామని తెలిపారు. వారిని తహశీల్దార్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సంపద తయారీ కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలు ఆర్థిక పరిపుష్టిని కలిగి ఉండాలంటే స్థానిక వనరులైన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట డిఎల్‌డిఒ ఎస్‌టివి.రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని సంధిపూడి, నవాబుపేట గ్రామాల్లో ఎంపిడిఒ ఎ.రాజుతో కలిసి శనివారం ఆయన పర్యటించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్‌లు తోట భవానీ, సూరంపూడి ముత్యాలమ్మ, గ్రామ కార్యదర్శులు ఎస్,వీర్రాజు, వి.హనుమకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు తోట వెంకటేశ్వరరావు, నామాల సత్తిబాబు, మాజీ సర్పంచ్ గురుచంద్ర స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపాలెం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సత్యప్రసాద్ కొద్ది కాలం కిందట అనారోగ్యంతో మరణించారు. మృతుని కుటుంబానికి జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ తరపున శనివారం సాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ తరపున ప్రకటించిన రూ.1లక్ష సాయాన్ని మృతుడు సత్యప్రసాద్ ఇంటి వద్ద ఆయన కుటుంబ సభ్యులకు ఎంఎల్ బండారు సత్యానందరావు చెక్కు అందించారు. అంతేకాకుండా ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు తనవంతు సాయంగా రూ.20 వేలు అందజేశారు. ఎంఎల్‌ఎ సత్యానందరావు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తమ తోటి కుటుంబానికి చేసిన ఈ సాయం ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు.

విద్యార్థులకు జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

జిఎస్‌టి పన్నులు తగ్గింపుపై మండలంలోని బడుగువానిలంక ఎంపియుపి స్కూల్లో విద్యా ర్థులకు సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన శనివారం అవగాహనా సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సిహెచ్‌వి.వెంకటరెడ్డి మాట్లాడుతూ జిఎస్‌టి సంస్క రణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఐవిఎస్‌ఎల్‌ఎస్.శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటంగా జిఎస్‌టి 2.0

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్‌టి 2.0 ప్రచార ఆర్భాటానికే పరిమితమైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ ప్రచారంలో భాగస్వాములవడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు ఒరిగిందేమీ లేకపోయినా పాలకుల మెప్పుకోసమే పని చేస్తున్నారనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్‌టి బాదుడుకు తెరలేపిన విషయం విధితమే. పప్పులు, నూనెలు, వ్యవసాయ పనిముట్లు అనే తేడా లేకుండా కొన్నేళ్లుగా అన్ని రకాల వస్తువుల పైనా జిఎస్‌టి పేరుతో వసూలు చేశారు. జిఎస్‌టితో సామాన్యుల గోళ్లూడపీకిన బిజెపి ప్రభుత్వం ఎట్టకేలకు కాయ కల్ప చికిత్స చేపట్టింది. ఈ నేపథ్యంలో జిఎస్‌టి 2.0ను తెరపైకి తెచ్చింది. శ్లాబుల్లో స్వల్ప మార్పులు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ పన్నుల తగ్గింపు అంటూ అధికారులు చేస్తున్న ప్రచారానికి, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలకు పొంతన లేకపోవడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యాపారులు పన్నుల్లో తేడాలను అక్రమంగా సొమ్ము చేసుకోకుండా జిఎస్‌టి కౌన్సిల్ పరిధిలో నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ (ఎన్‌ఎఎ) పని చేస్తుంది. ఈ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన వారికి అవసరమైతే జరిమానాలు విధించాలి. కాని ఈ అథారిటీ ప్రభావం జిల్లాలో ఎక్కడా కన్పించడంలేదు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి వస్తువుపై పాత ధరలు కొత్త ధరలు ముద్రించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. ఫలితంగా సూపర్ జిఎస్‌టి పేదల జీవనాన్ని మెరుపర్చలేకపోతోంది.

ఆటో కార్మికులు శాంతించేనా??

ఉచిత బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకుంటామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం నుంచి 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలకు రూ.15వేలు చొప్పున జమేసింది. దీనిపై ఆటో కార్మికులు సంతోషంగా లేరు. పాలక పార్టీలకు చెందిన కార్మికులు సైతం ప్రభుత్వ నిర్ణయంపై సుముఖంగా లేదు. ఏడాదికి ఒక్కసారి రూ.15వేలు ఏస్తే ఏడాదంతా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు. దీనికి సర్కారు వద్ద సమాధానం లేదు. ఉపాధికి ఎసరు పెట్టి ఎంగిలి మెతుకులు విది ల్చారంటూ ఆటో వాలాలు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే ఉచిత సర్వీసులకు తాము వ్యతిరేకం కాదని తమకు ఉపాధినైనా కల్పించాలని లేదా ఆర్‌టిసిలో ఉద్యోగాలైనా కల్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే ఆటోవాలాలు ఉపాధిని కోల్పోయి రోడ్డెక్కారు. ప్రభుత్వం అందించిన సాయంతో శాంతంగా ఉంటారో... లేదా ఉపాధి కోసం మళ్లీ ఉద్యమిస్తారో చూడాలి.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు వారాలుగా చలి తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్వాసకోస వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలుకొని వివిధ రకాల పరక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్‌ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసరాలు పైపైకి

ఓవైపు కూరగాయల ధరలు, మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు కొనుగోలు దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కార్తీక మాసం రాకముందే ధరలు పెరగటం ఆందోళన కల్గిస్తోంది. బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడు తున్నారు. రైతు బజార్లలో కూరగాయల నాణ్యత లేమి వెంటా డుతోంది. దీనిపై దృష్టి సారించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు. కూరగాయాలు కేజీ కొనుగోలు చేయాలంటే ఏరకమైనా రూ.50పై మాటే. రైతు బజార్లలో క్వాలిటీ కూరగాయలు ముందుగానే హోటళ్లకు తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీన్ని కట్టడి చేయడంలో అధికారుల చొరవ లోపించింది. మరో వైపు బియ్యం ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆదాయానికి మించి నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరగడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

ఎంఎల్‌ఎ వేగుళ్లను కలిసిన ఎంపిపి

ప్రజాశక్తి - మండపేట

వైసిపిని వీడి టిడిపిలో చేరిన మండపేట ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్(వాసు) శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును కలిశారు. మండపేట టిడిపి కార్యాల యంలో ఆయన ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండపేట ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాసు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - కాట్రేనికోన

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం ఎంపీ గంటి హరీష్ మాదుర్‌తో కలిసి ఆయన మండల పరిధిలోని చెయ్యేరు పంచాయితీ పరిధిలో పలు గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, టిడిపి రాష్ట్ర నాయకులు నడింపల్లి సుబ్బరాజు, చవటపల్లి నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు శ్రీను, నంద్యాల వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు సచివాలయం నందు మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దసరా సెలవులలో వృత్తి విద్యా కోర్సుపై శిక్షణ శనివారంతో ముగిసింది. సచివాలయంలో అందుబాటులో ఉన్న సిస్టం ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ ఆపరేటింగ్, ప్రభుత్వ పోర్టల్ ద్వారా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి సచివాలయ ఉద్యోగులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఇఒ బి.అప్పాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కంప్యూటర్ సాంకేతిక అవగాహన కలిగితే భవిష్యత్తులో చదువు ఉపాధి అవకాశాల పెరుగుదల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతికతతో ఐటీ రంగంలో వస్తున్న మార్పులు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం.వీరన్న చౌదరి, విఆర్ఒ రాజశేఖర్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ షరీఫ్ ఉనిస్సా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరును 'తూర్పు'లో కలపాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రమైన ఆలమూరు సమత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు సామ్యూల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీ నాయకులు ప్రజా సంఘ నాయకులు హాజరై చర్చించారు. దీనిపై ఆందోళన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం ఐక్య కార్యాచరణ కోసం కమిటీని ఏర్పాటు చేసి నిర్వహణ కన్వీనర్లుగా ముగ్గురుని నియమించిందన్నారు. ఇటీవల ఈ మేరకు కాపు కళ్యాణ మండపంలో అన్ని పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయించినట్లు వారు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.రామకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నేత జె.సత్తిబాబు, బిఎస్‌పి గుర్రపు కొత్తియ్య, ఎఐఎస్‌ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, వెంకట్, అఖిల భారత రైతు కూలీ సంఘం రంపజాన్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు, అడ్వకేట్ నరసింహారావు, రిటైర్మెంట్ టీచర్ సాయిబాబా తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాలకృష్ణకు పలువురి అభినందన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులై పొందిన పితాని బాలకృష్ణ ను పలువురు అభినందించారు. శనివారం అయినాపురం గ్రామ సర్పంచ్ మోకా రామారావు, వైస్ ఎంపిపి మట్టపర్తి సురేష్, ఎంపిటిసి సభ్యుడు బొంతు శ్రీనివాస్(తానేలంక), నగర పంచాయతీ 7వ వార్డు కౌన్సిలర్ గంజా శ్రీను, అయినాపురం వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ చప్పిడి శ్రీను, శీలం రామకృష్ణ తదితరులు బాలకృష్ణ నివాసానికి వెళ్ళి శాలువా కప్పి అభినందించారు. బాలకృష్ణ మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ అన్నారు. శనివారంకపిలేశ్వరపురం పంచాయతీ కార్యాలయం వద్ద అంగనవాడి ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిణి యు.పూర్ణిమ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.రత్నకుమారి, అంగన్‌వాడీ కార్య కర్తలు గర్భిణులు, బాలింతలతో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్‌వైజర్, ఐ మాణిక్యం, కూటమి నాయకులు నెక్కంటి శ్రీరామ్ జీ, పార్వతిని మురళీకష్ణ, బలవ రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

హిందీ టీచర్ రత్నకుమారికి సన్మానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ జడ్‌పిఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని దేవుళ్ల రత్నకుమారిని శనివారం సన్మానిం చారు. హైస్కూల్ హెచ్‌ఎం పేరి రాజశేఖర్ ఆధ్వర్యంలో వాడ్రేవు సాయిప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రత్నకుమారి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక య్యారు. ఈ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధి రత్నపద్మావతి చేతుల మీదుగా దేవళ్ళ రత్నకుమారికి సన్మానం చేసి రూ.5 వేల నగదు, శాలువా, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో అరవ విస్సు, ఉమా పతి, ఆని శ్రీను, మూర్తి, స్వామి, ఉమ, రాధ, భవాని పాల్గొన్నారు.

7న వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు గల వికాస కార్యాలయం మినీ ఉద్యోగమేళా ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తారని కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫాక్సకన్ కంపెనీ బెంగళూరు మరియు పహార్వార్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీలకు సంబంధించి ఇంటర్వ్యూలు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని 30 సంవత్స రాల లోపు వయస్సు కలిగిన మహిళ, పురుష అభ్యర్థులు వారి యొక్క బయోడేటాతో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ పేర్కొన్నారు. ఇంటర్వ్యూలు పూర్తి అయినా వెంటనే ఎంపికైన వారికి నియామక పత్రాలు కూడా అందజేస్తారన్నారు.

నత్రజని వినియోగాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరిలో రైతులు నత్రజనం తగ్గించాలని బండల వ్యవసాయ అధికారి టివిఆర్.మణిదీప్ తెలిపారు. వెలంపాలెం గ్రామంలో శనివారం గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరిలో ఆకు ఎండు తెగులు అనేది బ్యాక్టీరియా వల్ల కలుగుతుందన్నారు. లక్షణాలు మొక్కల ఆకుల చివరల నుంచి మిడిభాగం వరకు పసుపు రంగు నీటి మచ్చలు ఏర్పడి, తరువాత ఆకులు ఎండిపోతాయన్నారు..ఆకులపై ఉదయం వేళ పసుపు రంగు జిగురు కనిపిస్తుందని ఇది గాలితో ఇతర మొక్కలకు వ్యాప్తి చెందుతుందన్నారు. ఎండు భాగాలు తరంగాల మాదిరిగా ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి కారణంగా మొక్కల వద్ధి దిగుబడికి 80 శాతం వరకు నష్టం కలుగుతుంది. ఎక్కువ నత్రజని ఎరువుల వాడకం, దగ్గరగా పంట నాట్లు నాటటం వ్యాధి వ్యాప్తికి కారణం. నివారణచర్యలను వివరించారు. కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా స్ట్రెప్టోసైక్లిన్ వంటివి స్ప్రేలు వరుసగా 2-3 సార్లు చేయడం,పొలంలో నీటి పారుదల నిర్వహణ - వ్యాధి ఉన్న నీరు పొలం నుండి బయటకు వెళ్లేలా చూడటమన్నారు. కార్యక్రమానికి నాయకులు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

పుల్లేటికుర్రు సొసైటీలో రూ.రెండు లక్షల డిపాజిట్

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నీలం వెంక టేశ్వరరావు, వెంకటలక్ష్మి శనివారం రూ.2 లక్షల డిపాజిట్ చేసినట్టు ఛైర్మన్ దొమ్మేటి సురేష్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మరింత మంది ముందుకు వచ్చి సొసైటీ పురోభివృద్ధికి సహకరిం చాలన్నారు. డిపాజిట్ పత్రాలను ఛైర్మన్‌తో పాటు సిఇఒ ప్రసాద్, పర్సన్ పెచ్చెట్టి హరిబాబు చేతులు మీదుగా డిపాజిట్ దారులకు అందజేశారు.

కేశవస్వామిని దర్శించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారిని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జి.అనుపమ చక్రవర్తి శనివారం దర్శించుకున్నారు. ఆమెకు ఇఒ బివి.వెంకటరమణమూర్తి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.

లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన మాకే నరసింహమూర్తి, S/o. ముత్యాలు, డో.నెం. 4-83, చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఆస్తి అనగా ది. 23-01-1999 సం॥ము తేదీన కాకినాడ సబ్ రిజిస్టర్ ఆఫీసులో చేరిన నా క్లయింటు చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం కాపురస్తులు కాకినాడ జగన్నాధపురం చిన్నం వీర వెంకట ప్రతాప్‌రెడ్డి, భార్య శ్రీమతి చిన్నం పార్వతి అనురాధ గార్ల వల్ల క్రయం పొంది దఖలు పడిన సర్వే నెం. 65/2, 66/3, 4, 5 మరియు 68/1ర్లు బాపతు య. 1.60 ట్లు భూమి నెం. 36/84రుగా లేఅవుటు ప్లాటు నెం. 52రు, దాఖలా 311 చ॥గ॥ లేక 260.03 చ॥మీ॥ దస్తావేజు నెం. 384/1999 కి లింకు డాక్యుమెంట్లు 2368/1985, 912/1998 పడిపోయినవి. నా క్లయింటు జిరాక్స్ నిమిత్తం నా క్లయింటు వలసపాకల గ్రామము నుండి సర్పవరం జంక్షన్ వచ్చేసరికి ది. 11-9-2025న పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నా క్లయింటుకు గాని, ఈక్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు. ఈ ఆస్తిపై ఎటువంటి తనఖాలు గాని, బ్యాంకు లోన్లు గాని లేవు.

దండంగి రామారావు, అడ్వకేటు
తిమ్మాపురం, సెల్: 9912619911

పత్రికా ప్రకటన



కీ॥శే॥ యాళ్ళ చింతాలు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లి గ్రామపంచాయతి, వడ్డి చెరువు, డో.నెం. 8-4 కాపురస్తులు యాళ్ళ చింతాలు, S/o. వెంకన్న గారి కుమారుడు యాళ్ళ సత్యనారాయణ ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తండ్రి **యాళ్ళ చింతాలు** గారు భీమనపల్లి పంచాయతీ, వడ్డి చెరువు గ్రామంలో మా ఇంటి వద్ద 10-9-1995 సం॥రంలో మరణించారు. వీరి మరణం భీమనపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: యాళ్ళ సత్యనారాయణ
S/o. చింతాలు (లేటు), డో.నెం. 8-4,
భీమనపల్లి, వడ్డి చెరువు గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9502312685

పత్రికా ప్రకటన

కీ॥శే॥ మాకే దుర్గారావు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఉప్పలగుప్తం గ్రామపంచాయతి, మధుర పేట, డో.నెం. 6-98 కాపురస్తులు మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు గారి భార్య ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా భర్త **మాకే దుర్గారావు** గారు ఉప్పలగుప్తం పంచాయతీ, మధుర పేట గ్రామంలో మా ఇంటి వద్ద 05-4-1989 సం॥రంలో మరణించారు. వీరి మరణం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు (లేటు)
డో.నెం. 6-98, ఉప్పలగుప్తం పంచాయతీ,
మధురపేట గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9908361327

CHANGE OF NAME

I **SUBHASH CHANDRA JAYANTH VELUGUBANTI, S/o Velugubanti Satyanarayana,** resident of D.No. 12-16-27/2A, 1st Street, Gandhi Nagar, Nidadavole, E.G.District, A.P.-534301, have changed the name of my minor son (aged 3 Years) **MOHIT PRABHAV VELUGUBANTI (Old Name)** to **TIRTHESHA VELUGUBANTI (New Name).** He shall hereafter be known as **TIRTHESHA VELUGUBANTI (New Name).** It is certified that I have complied with other legal requirements in this connection.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 633 of 2024 in ARBITRATION CASE No.563 of 2013
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి. హెచ్. ఆర్
మరియు
1. **చమ్మంగి దుర్గ, భర్త:** సత్యా ప్రసాద్, వయస్సు: 40 సం॥ర॥లు, వ్యాపారం, డోర్ నెం.51-4-15, నక్కా వారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **బొడ్డు వీరబాబు, తండ్రి:** అప్పారావు, వయస్సు: 47 సం॥ర॥లు, వ్యాపారం, డోర్.నెం.: ఎల్.284, వార్డ్ నెం.4, కొవ్వూరు, కాకినాడ జిల్లా-533016 కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **06-10-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుల్లేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.03-10-2025 కాకినాడ. సెల్: 94944 85234

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 798/2024
Between:
Canara Bank (Previously Syndicate Bank) Temple Street, Main Branch & Authorized Officer, Kakinada, Rep. by its Senior Manager, Karri Viswakala ***...Plaintiff***
AND
M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor, Mullu Pavan Kumar and another ***...Defendants***
To:
Defendants:
D-1: M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor Mullu Pavan Kumar, S/o. Venkateswara Rao, Business, D.No. 19-4-3, Bank peta, Opp. HP Petrol Bunk, Cinema Road, Kakinada - 533001.
D-2: Pedapudi Satyanarayana, S/o. Appa Rao, Business, D.No. 19-4-102, Cinema Road, Bank Peta, Kakinada 533001.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
ఇ.పి. నెం.69/2019, ఒ.ఎస్.నెం.246/2015
మధ్యన:
కొంజర్ల కొండబాబు ***...పిటీషనర్/3rd పార్టీ***
మరియు
గింజాల రాజు మరియు ఇతరులు ***...రెస్పాండెంట్***
రెస్పాండెంట్ నెం-2/JDr:
2: పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు, తండ్రి: ఆదినారాయణ, వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం, డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు అయిన మీకు, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా నోటీసు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. అందువలన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాదుల ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.10-10-2025వ సం॥రం తేదీని ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా: 10-10-2025
జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 134/2024
Between:
చోడిశెట్టి (గెద్దమూరి) కృష్ణవేణి ***-పిటిషనర్***
మరియు
చోడిశెట్టి శ్రీనివాసు ***-రెస్పాండెంటు***
To:
చోడిశెట్టి శ్రీనివాసు, S/o. లేటు సత్యనారాయణ, 40 సం॥లు, డో.నెం. 70-2-90, ఆకులవారి వీధి, రమణయ్యపేట, సర్పవరం జంక్షన్, కాకినాడ రూరల్ ***-రెస్పాండెంటు***

పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం పిటిషనర్ ఎన్నిమార్లు నోటీసు బేటాలు కట్టిననూ మీరు అందుకోకుండా తిప్పివేయుచు న్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసు పూర్వకముగా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయంగా గాని, న్యాయవాది కృతముగా గాని **ది. 16-10-2025వ తేదీన పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరుగా ఉండవలయును. అట్లు కాని ఎడల దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని రూఢీగా నమ్మవలయును.
కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం

ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
O.S. 68/2024
Between:
Yenuganti Venkateswara Rao ***...Plaintiff***
AND
D-1: Bejawada Atchutam & Others
D-2: Adapa Bangaram, W/o Nagu, age 25 years, House wife, P.Rayavaram, Pithapuram Mandal
D-3: Bejawada Yesodha, D/o. Bejawada Satyanarayana, age 16 years, P.Rayavaram, Pithapuram Mandal (3rd defendant beeing mother represented by guardian her mother B.Atchutam) ***...Defendants***

పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదులుకి ఎన్నిమార్లు సమన్లు చేసినను 2, 3 ప్రతివాదులు తీసుకొనుటకు నిరాకరించినందున శ్రీ కోర్టు వారు I.A. 432/2025 లో ఆర్డర్స్ ప్రకారం పై 2, 3 ప్రతివాదులకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదుల హాజరు నిమిత్తం ది. 07-10-2025 కలదని, కావున ఆక్షేపణలు ఉన్నచో ప్లీడరు ద్వారా గానీ, స్వయంగా గాని పై కోర్టులో వాయిదా తేదీ అయిన **07-10-2025వ తేదీన ఉదయం 10.30** నుండి హాజరు కావలెను అని ఇందుమూలంగా మీకు తెలియజేయడం అయినది. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తదుపరి చర్యలు తీసుకోబడును అని రూఢీగా నమ్మవలెను.
వాయిదా తేదీ: 07-10-2025
ఎ.వి.రామారావు
పిఠాపురం Advocate for Plaintiff
ది.04-10-2025 పిఠాపురం

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 831/2024
Between:
Canara Bank (Previously Syndicate Bank) Dairy Farm Centre Branch, Kakinada, Rep. by its Senior Branch Manager & its authorized attorney, Akondi Kanakeswarudu ***...Plaintiff***
AND
Kuramdasu Anand and another ***...Defendants***
To:
Defendants:
D-1: Kuramdasu Anand, S/o. K.Appa Rao, Proprietor of Sri Vishnu Priya Kirana & General Stores, R/o. D.no. 1-422/1, Rayudupalem, Kakinada - 533005.
D-2: Avala Murthy, S/o. Appa Rao, R/o. D.No. 1-422/1, Near Kamala Convent, SRMT Colony, Rayudupalem, Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 6/2025
పార్టీలు:
భమిడి కామేశ్వరరావు ***...పిటీషనరు***
మరియు
భమిడి వెంకట రత్నం మరియు వగైరాలు ***...రెస్పాండెట్లు***
1) భమిడి వెంకట రత్నం, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
2) భమిడి సుబ్బారావు, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
3) గుడిమెట్ల హైమావతి, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, (భర్త) (లేటు) గుడిమెట్ల సూర్యనారాయణ, డోరు నెం. 2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.

పై పిటీషనరు రెస్పాండెంట్లు పై వారి తండ్రి గారు భమిడి మేద దక్షిణామూర్తి మరణించినందున పిటీషనరు అయిన భమిడి కామేశ్వరరావును వారసుడిగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషను పై కోర్టులో ది. 22-10-2025వ తేదీ కు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 22-10-2025వ తేదీ ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చు కోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.
జె.బి.యస్.బాపూజీ, అడ్వకేట్,
డోర్ నెం.23-16-39/3, ఫ్లాటు నెం.102
అమరావతి రెసిడెన్సీ, హరిపురం,
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-9-2025 సెల్:9866472266

మహారాజశ్రీ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 80/2025
Between:
1. Danam Sadhana
2. Danam Karthikeya Chandra sekhar
3. Danam Jishnav Chowdari
(Plaintiffs 2 and 3 are being minors Represented by their mother / narural Guardian)
...Plaintiff
AND
1. District Registrar of Births and Deaths, Alluri Seetha Rama Raju District.
2. The Thasildar, Alluri Seetha Rama Raju District.
3. The Collector, Alluri Seetha Rama Raju District.
4. Dy.Director (A/cs), CRPF, New Delhi, Plot No. 14, PSP-2, Sector-23, Rohini New Delhi.
...Defendants

పై నెంబరు దావాలో భార్య భర్తలు అయిన శ్రీ దానం శివరామకృష్ణ, దానం సాధన లకు 1) దానం కార్తికేయ చంద్రశేఖర్, 2) దానం జిష్ణవ్ చౌదరి అను ఇద్దరు పిల్లలు ఉండి ఉన్నారు. దానం శివరామకృష్ణ CRPF ఉద్యోగిగా పని చేస్తున్నారు. తన సెలవులు అనంతరం తూ॥గో॥జిల్లా నెల్లిపూడి గ్రామం గంగవరం మండలం, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా తన స్వగ్రామంనకు వచ్చి తిరిగి తన ఉద్యోగం నిమిత్తం బయలుదేరి వెళుతూ దిమాపూర్ రైల్వేస్టేషన్‌లో దిగి 20-5-2017వ తేదీన ఇంపాల్ వెళ్ళుటకు ఒక ప్రైవేట్ వాహనము ఎక్కి ఉన్నాడు. దర్మిలా అప్పటినుండి కనబడుటలేదు మరియు అతని సెల్‌ఫోన్ కూడా పనిచేయడం లేదు. ఈ విషయం దానం సాదన ఇంపాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు రిజిస్టర్ (FIR) చేసుకొని యున్నారు. అప్పటినుండి ఎంత వెతికిన కనిపించలేదు. అతని ఆచూకీ తెలియలేదు. కనుక శ్రీ దానం శివరామకృష్ణ మిస్సింగ్‌ను డెత్‌గా డిక్లేరు చేయమని పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు **దావా 10-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా కలదు.** కావున దానం శివరామకృష్ణ కనపడకపోవడంపై గంగవరం మరియు తూ॥గో॥జిల్లా రాజమండ్రి పరిసర ప్రాంత ప్రజలకు ఎవరికైన అభ్యంతరములు ఉన్న ఎడల మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములను తెలియపర్చవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది. లేని ఎడల సదరు దావా పై కోర్టు వారు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.
బి.వి.సుభద్ర, అడ్వకేట్
రాజమండ్రి ఆర్యాపురం, రాజమండ్రి
04-10-25 సెల్: 9849638630